RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా..
అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి
అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక
అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా
విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు
మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును
సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 132 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 10 మార్చి 2025 | వెల : 4/-

# పోలీసులు జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ టోర్నమెంట్..





**ఒక్క పరుగుతో విజయం సాధించిన పోలీసులు..**

**డ్రగ్స్ నివారణ చర్యగా పోలీసుల ఆధ్వర్యంలో క్రీడలు..**

**బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**

**మందమర్రి,మార్చి09(సూర్యరేఖ)** మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సమాజ శ్రేయస్సు కోసం సమిష్టిగా పాటుపడుతున్న పట్టణ పోలీస్,జర్నలిస్టులకు మధ్య స్నేహ పూర్వక క్రికెట్ టోర్నమెంట్ జరిగింది.సింగరేణి పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన స్నేహ పూర్వక క్రికెట్ టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో ఒకే ఒక్క పరుగు తేడాతో పోలీస్ జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచిన విలేకరులు ఫీల్డింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీసుల జట్టు 111 పరుగులు చేసి విజేతగా నిలువగా, నిర్దేశించిన ఓవర్లు ముగియడంతో లక్ష్య ఛేదనలో ప్రెస్ క్లబ్ జట్టు 110 పరుగులు సాధించి రన్నర్ గా నిలిచింది.అనంతరం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ చేతుల మీదుగా విన్నర్ ట్రోఫీని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,రన్నర్ ట్రోఫీని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ అందుకోగా, ఆటలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్‌కు “మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్” అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ... యువతను మాదకద్రవ్యాల నుంచి మరల్చేందుకు క్రీడలు గొప్ప సాధనమని అన్నారు. జీవితంలో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల అవసరమని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా ఎదగాలని ఆకాంక్షించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసులతో పాటు జర్నలిస్టులు కూడ తమ పాత్ర వహించాలని కోరారు.డ్రగ్స్ నివారణ చర్యలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే పోలీసులు జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక మ్యాచ్ జరగడం శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసులతో పాటు ప్రజలందరూ కలిసి కృషి చేయాలని కోరారు.క్రీడలు యువతను నేరాల నుంచి దూరంగా ఉంచేందుకు మంచి మార్గమని,అందరూ ఈ భూతాన్ని తరిమికొట్టేందుకు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యతిరేకంగా యువతకు అవగాహన కల్పించేందుకే ఇట్టి క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ. మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలు నాశనమవుతున్నాయని, చిన్న వయసులోనే యువత ఈ వ్యసనాల బారిన పడటం భవిష్యత్‌ను ప్రమాదంలో పడేస్తోందని,డ్రగ్స్ వలలో చిక్కుకున్నాక బయటపడటం చాలా కష్టతరమని, క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ...డ్రగ్స్ యువత జీవితాన్నె నాశనం చేస్తున్నాయని,దీని ప్రభావం ఒక్క వ్యక్తికి కాకుండా కుటుంబానికి,సమాజానికి నాశనం చేసే ముప్పుగా మారిందని,మాదకద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతంగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఎస్ఐలు,పోలీస్ కానిస్టేబుళ్లు,పట్టణ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయండి..

**జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ,కార్యదర్శి ప్రవీణ్ కుమార్.**



**రాజేంద్రనగర్,మార్చి 09** టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,కార్యదర్శి ప్రవీణ్ కుమార్,లు పిలుపునిచ్చారు.ఈ నెల 11 మంగళవారం శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దటూరు శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న జిల్లా రెండవ మహాసభకు మీడియా అకాడమీ చైర్మన్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె శ్రీనివాస్ రెడ్డి,మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు మాజీద్, సత్యనారాయణ,నగునూరి శేఖర్,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీ కార్యదర్శి రాంనారాయణ,లతో పాటు పలువురు జాతీయ,రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు తెలిపారు.జిల్లాలోని జర్నలిస్టులు అందరూ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు.జిల్లాలో 25 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఈ మహాసభల సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు హాజరు కావాలని వారు కోరారు.

## శాంతి భద్రతల కోసమే పోలీస్ కవాతు..



**కామారెడ్డి,మార్చి 09 (సూర్యరేఖ)** శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని రూరల్ సీఐ రామన్ అన్నారు ఆదివారం పట్టణంలోని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసు కావాతూ నిర్వహించారు పట్టణంలోని దేవునిపల్లి కాకతీయ నగర్,గాయత్రి నగర్ కాలనీ,లలో కావాతూ సాగింది. ప్రజలకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రక్షణ కల్పిస్తామని పోలీసులు తెలిపారు. రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో పోలీసు సాయుధ మలగాలతో టి మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజల్లో ధైర్యం నింపడానికి పోలీస్ ఫ్లాగ్ మార్చ్ అని ప్రజల భద్రతే ముఖ్యంగా ఈ ఫ్లాగ్ మార్చి నిర్వహించినట్లు ప్రజలకు నిత్యం అందుబాటులో పోలీసులు ఉంటారని భరోసా కల్పించారు.శాంతి భద్రతలకు విగోతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పుష్పరాజ్ హెచ్చరించారు.ఈ ఫ్లాగ్ మార్చులో భిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు ఆర్.ఎస్.ఐ సాయి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ట్రోఫీలో విజేతలకు బహుమతుల ప్రదానం..






**పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 09** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన కేసీఆర్ ట్రోఫీ కప్ కు క్రీడాకారులు సత్తా చాటారని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పెద్ద మంగళారంలో గల హాట్ స్పాట్ క్రికెట్ గ్రౌండ్ లో కేసీఆర్ ట్రోఫీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పుట్టిన రోజును రోజున ఫైనల్ ఆట ఆడడం జరిగిందని, భవిష్యత్తులో యువతకు, మహిళలకు అన్నిరకాల క్రీడా రంగాలలో ప్రాధాన్యత ఇస్తూ ట్రోఫీలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ క్రికెట్ ట్రోఫీలో మొదటి స్థానం కైవసం చేసుకున్న ఆల్ఫా 11 టీం శ్రీకాంత్ కు రూ.75 వేలు,రెండవ స్థానం రూ.50 వేలు,ఆరోలియా అవేంజర్స్ టీం అజయ్ కి,జై హనుమాన్ 11 టీంకి మూడవ స్థానం రూ.25 వేలు,రమేష్ తో పాటు సిరీస్ ప్రథమ ఆటగానిగా దీపక్ సింగ్,బ్యాట్స్ మ్యాన్ గా రమేష్ సింగ్ సాధించారని అట్లాగే ఆల్ఫా 11 టీం వారిలో బెస్ట్ బౌలర్ మనోజ్ కాగా,బెస్ట్ ఫీల్డర్ రఘులకు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం విజేతలకు ట్రోఫీలు అందజేశారు.ఈ కార్యక్రమం లో సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్,సంగం శ్రీకాంత్, రామసుబ్బా రెడ్డి, మాల్యాద్రి నాయుడు,యాలాల కిరణ్, శ్రీనాథ్, భానుచందర్, సుమనళిని,కందాడ ప్రవీణ్, కృపాకర్, మహేందర్,రమణ మూర్తి, హుసేన్, తిరుపతి, సాగర్, మోనిష్,బిందు,అనుషా,అన్ను,సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హక్కులు బాధ్యతలు రక్షణపై డిగ్రీ విద్యార్థి నీల ర్యాలీ..




**నెహ్రూ యువ కేంద్రం రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలు..**

**60 మంది విద్యార్థినిలు ప్లే కార్డ్స్ బ్యానర్లతో పట్టణంలో నినాదాలతో ర్యాలీ..**

**మహిళలే మానవజాతికి పట్టుకొమ్మలు..**

**స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ**

**రామాయంపేట,మార్చి 09(సూర్యరేఖ)** మహిళలే మానవజాతికి పట్టుకొమ్మలని, పునాదులని,ఆడపిల్లలను కాపాడుకోవాలని, మహిళలకు రక్షణ ఇవ్వాలని రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ అన్నారు.యువ కేంద్రం సిద్దిపేట వారి ఆదేశాలతో కేంద్ర యువజన సర్వీసులు ఉపాధి క్రీడలు అవగాహన శాఖ వారి తరఫున స్థానిక రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో యువభారత్ యువ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా మహిళ దినోత్సవ సందర్భంగా మహిళల హక్కులు రక్షణ అవగాహన స్ఫూర్తి కోసం ఆదివారం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కు చెందిన డిగ్రీ కాలేజ్ విద్యార్థినీలు 60 మంది పాల్గొన్నారు.రామాయంపేట మెదక్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా కొనసాగి 44 రహదారిపై మహిళలను రక్షించాలి.. బాలికలను కాపాడాలి,మహిళా హక్కులను ప్రోత్సహించాలని నినాదాలు చేశారు.ప్లే కార్డ్స్ జాతీయ జెండాలతో సోషల్ వెల్ఫేర్ కాలేజీ వరకు ర్యాలీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల పిడి స్పందన యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ సభ్యులు కుష్టి అభిరామ్,నితిన్ భాను ప్రసాద్,భానుదాస్,దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ పద్మశ్రీ హిల్స్ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి ర్యాలీ





**నిరసన తెలిపిన వారికి అండగా నిలిచిన బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్..**

**అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ముందడుగు..**

**రాజేంద్రనగర్,మార్చి 09** రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశ్రీ హిల్స్ కాలనీ వాసులు మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ఆందోళన నిర్వహించారు. సమస్య పరిష్కారం కోసం ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలుసుకున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు తెలిసిన వెంటనే సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడారు. కాలనీవాసులతో వారంరోజుల్లో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.దీంతో కాలనీ వాసులు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.నిరసన తెలుపుతున్న వారికి తమ వంతుగా అండగా ఉంటామని వివరించారు.మంచినీటి సమస్య పరిష్కారం చూపుతామని వెల్లడించారు.

# జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





**మందమర్రి,మార్చి 09(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర పాఠశాల,బాలికల పాఠశాల 1999-2000 విద్యా సంవత్సరాల్లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు గత స్మృతులను స్మరించుకుంటూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నాడు తరగతిలో అల్లరి చేసిన రోజులు,గురువులు నేర్పిన క్రమశిక్షణ,వారు ఉపయోగించిన ఊత పదాలు, దండించిన విధానం గుర్తు చేస్తూ మధురానుభూతుల్లో మునిగిపోయారు. అనంతరం తమ జీవితాల్లో మలుపు తిప్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించిన విద్యార్థులు పూల మాల వేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.బాలుర ఉన్నత పాఠశాలలో అప్పటి ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ప్రేమ్ సాగర్, జగన్, లను,బాలికల ఉన్నత పాఠశాలలో నాగేశ్వర్ గౌడ్, ఎన్. స్వామి, జి.గురు ప్రసాద్,ఫక్రుద్దీన్, రమా,జ్యోతి లను ఘనంగా సన్మానించారు.గ్రూప్ ఫొటోలు,సెల్ఫీలు తీసుకుంటూ జ్ఞాపకాలను మదిలో నింపుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు నృత్యాలు అలరించాయి. మహాసమ్మేళనాలు జరుపుకోవడం వల్ల స్నేహబంధం పటిష్టం అవుతుందని అభిప్రాయపడ్డారు. అపూర్వ కలయికను మధురానుభూతిగా కల్పించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు కుడిపూడి శ్రీనివాస్, అరుణ్,మిడిదొడ్డి శ్రీను, రాజమౌళి, రాజు,చందు,రమేష్ లకు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ స్థితిగతులు మార్చడంలో మహిళలు ప్రముఖ ప్రాత..





**సృష్టికి మూలం మహిళ..**

**మహిళల ఐక్యత వర్ధిల్లాలి..మహిళా శక్తి వర్ధిల్లాలి..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 09** మహిళలు సమిష్టి కృషితో పని చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో భాగంగా డివిజన్ పరిధిలోని అరంఘర్ చౌరస్తా న్యూ ప్రిన్స్ ప్యాలెస్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా సోదరి మణులందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి మనిషి జీవితం మహిళలు ప్రసాదించినవేనని..ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే స్త్రీ గొప్పతనమేనని ఆయన స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళలు అని..మహిళలు లేనిదే సృష్టి లేదని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నియోజవర్గం నలుమూలల నుంచి ఐక్యతతో మహిళలు రావడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. దేశ స్థితిగతులు మార్చడంలో మహిళలు ప్రముఖ ప్రాత పోషిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలు తమ ప్రతిభ, నైపుణ్యాలతో దేశంలో అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిమాణం అన్నారు. స్త్రీలేనిదే జననం,గమనం,సృష్టే లేదని,అలాంటి గొప్ప మానవత్వం ఉన్న మహిళామూర్తిని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు.ప్రస్తుత సమాజంలో మహిళ అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడి రాణిస్తుండటం గర్వకారణమన్నారు. మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించడమే కాకుండా ఇతరులకు ఉపాధిని కల్పిస్తున్నారన్నారు.మహిళా శక్తి చాలా గొప్పదని అన్నారు. అనంతరం మహిళ అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ. దాదాపు పది సంవత్సరాల నుంచి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నలా ప్రతి విషయంలోనూ అండగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని మహిళా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ, అంగన్వాడీ,మహిళా గ్రూప్ ముఖ్య సభ్యులు,స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆకుల సూరిబాబు కుటుంబాన్ని పరామర్శించిన కంది శ్రవణ్ రెడ్డి



**ఉప్పల్,మార్చి 09 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఆకుల సూరిబాబు తండ్రి హఠాత్తుగా ఇటీవల మరణించారు.ఆదివారం ఆకుల సూరిబాబు ఇంటికి మేడ్చల్,మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి వెళ్లి ఆయనను పరామర్శించి మనోధైర్యం ఇచ్చి ప్రగడ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవాదాయ,ధర్మదాయ శాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్ (ధర్మా),హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, హబ్సిగూడ డివిజన్ సెక్రెటరీ పాల్గొన్నారు.

## 17 వ అఖిలభారత పద్మశాలి మహాసభలకు తరలి వెళ్లిన

**చిలుకానగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సకినాల ప్రసాద్,సంఘం ప్రతినిధులు..**



**ఉప్పల్,మార్చి 09(సూర్యరేఖ)** హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 17వ అఖిలభారత పద్మశాలి మహాసభలకు చిలుకానగర్ పద్మశాలి సంఘం ప్రతినిధులు ఆదివారం ఉదయం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.సంఘం అధ్యక్షులు సకినాల ప్రసాద్ నేత ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆలే నరేంద్ర, బెజగం శ్రీనివాస్,చిన్నం నవీన్ కుమార్,భవనం, పామ్ ఆంజనేయులు,సకినాల చందు,బడుగు రాములు,పుట్టపర్తి నర్సింగ్ రావు,సకినాల కనక దుర్గ ప్రసాద్,సబ్బని సతీష్,సకినాల జైన్,మధు,రాజు తదితరులు సంఘ సభ్యులు మహాసభకు తరలి వెళ్లారు.పద్మశాలి కులస్తులు ఐక్యంగా నిలిచి హక్కుల కోసం పోరాటం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.రాజకీయంగా ఎదగడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని వెల్లడించారు

## కన్నెపల్లి నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**వివరాలు తెలిపిన కన్నెపల్లి ఎస్సై ప్రశాంత్**



**బెల్లంపల్లి,మార్చి09(సూర్య రేఖ)** కన్నెపల్లి మండలంలో నకిలీ విత్తనాలను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు.ముందస్తు సమాచారం మేరకు మండలంలోని మిర్జాపూర్లో తనిఖీలు నిర్వహించగా బేరి నారాయణ ఇంట్లో నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు పేర్కొన్నారు.ఈ విత్తనాల విలువ సుమారు రూ.3.50 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.అలాగే రాజన్న,సురేశ్ వద్ద కూడా నకిలీ విత్తనాలు పట్టుకున్నట్లు చెప్పారు.కన్నెపల్లికి చెందిన బెర నారాయణ,వెంకటాపూర్‌కు చెందిన కొండగొర్ల రాజన్న,అదే గ్రామానికి చెందిన సురేష్ ఉన్నట్లు ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి..

**ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణలో ఇంచార్జి బెక్కం జనార్దన్**



**జగిత్యాల,మార్చి09(సూర్యరేఖ)** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ మార్చి 14 న పిఠాపురం చిత్రాడలో నిర్వహిస్తున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జగిత్యాల నియోజకవర్గం నుంచి తరలి వెళ్లేందుకు జగిత్యాలలో భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్లో పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో సమావేశ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మార్చి 14 న జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ను నియోజకవర్గ ఇంచార్జి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహణ సమావేశంలో పార్టీ జగిత్యాల రూరల్ అధ్యక్షులు బొల్లి రాము,పట్టణ నాయకులు హుస్సేన్,శ్రీకర్,రాయికల్ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ సాగుకు ఆధునికతను జోడిస్తేనే సురక్షిత ఆహారం,మానవ ఆరోగ్యం సాధ్యం..





**పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టుగా ఉద్యాన పంటల ఉత్పత్తులను పెంచాలి..**

**శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 09** నేల,మొక్కల ఆరోగ్యంతోనే భవిష్యత్తు ఆహార భద్రత,పోషక భద్రత ఆధారపడి ఉందని,కాబట్టి సహజ పద్ధతులకు ఆధునీకరణ జోడించి మొక్కల ఆరోగ్యాన్ని తద్వారా మనుషుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విద్యాలయం వేదికగా అమెరికాలోని అలభామలో గల ఆబర్న్ యూనివర్సిటీ, ఏషియన్ పిజిపిఆర్ సొసైటీతో కలిసి సంయుక్తంగా తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్వహించిన మొక్కల ఆరోగ్యం, ఆహార సేఫ్టీపై ఇంటర్నేషనల్ వర్క్ షాప్ కు ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టుగా ఉద్యాన పంటల ఉత్పత్తులను పెంచేందుకు గాను అవసరమైన ఉత్పాదకత పెరగాలంటే సేంద్రియ పద్ధతులను పాటించాలని, అలాగే ఆధునిక పరిశోధన ఫలితాలను మేలవించి సుస్థిర వ్యవసాయ పద్ధతుల వైపు మరలాల్సిన అవసరం ఉందని వర్సిటీ వైస్ ఛాన్సర్ అన్నారు.అంతర్జాతీయ సమస్యలో కీలక ఉపన్యాసం చేసిన అమెరికాలోని అలభామలో గల ఆబర్న్ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఏసియన్ పిజిపిఆర్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఎంఎస్. రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా సురక్షిత ఆహారం ప్రాముఖ్యత పెరిగిందని,అలాగే పరిశోధనలు అనేకం జరుగుతున్నప్పటికీ అత్యంత కీలకమైన, ప్రాథమికమైన పంటల ఆరోగ్యంపైన దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. రీజనరేటివ్ హార్టికల్చర్,నేచురల్ ఫామింగ్, సేంద్రియ సాగు,సమగ్ర వ్యవసాయం,జీవన ఎరువుల వాడకం వంటి పద్ధతుల దిశగా పరిశోధనలు ముమ్మరం కావాలని కోరారు. భారతదేశంలో పండే పంటల్లో రోగ నిరోధక శక్తి చాలా బాగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉద్యాన పంటలు ఉత్పత్తుల ఆధారిత బిజినెస్ కు చాలా అవకాశాలు ఉన్నాయని డాక్టర్ ఎమ్ఎస్ రెడ్డి చెప్పారు. తెలంగాణలోని పంటల ఆరోగ్యాన్ని సహజంగా పెంపొందించేందుకు అంతర్జాతీయ వర్క్ షాప్ ఉపయోగపడుతుంది అని వర్సిటీ అంతర్జాతీయ ప్రోగ్రామ్ల డైరెక్టర్ శ్రీనివాసన్ చెప్పారు. తెలంగాణ ఉద్యాన విద్యాలయం అమెరికాలోని ఏషియన్ పిజిపిఆర్ సొసైటీ కలిసి సంయుక్తంగా త్వరలోనే సంయుక్త పరిశోధనలు చేపట్టనున్నట్లు వర్సిటీ వైస్ ఛాన్సర్ తెలిపారు.ఈ సందర్భంగా అవగాహన ఒప్పందం పైన సంతకం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏ. భగవాన్,డీన్ డాక్టర్ ఎం.రాజశేఖర్,డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ విజయ,రాజేంద్రనగర్, మోజెర్ల ఉద్యాన కళాశాలల అసోసియేట్ డీన్,లు డాక్టర్ పోతరాజు ప్రశాంత్,డాక్టర్ పిడియం సైదయ్య, కన్సల్టెంట్ డాక్టర్ వీరాంజనేయులు, ప్రొఫెసర్లు, స్కాలర్లు,శాస్త్రవేత్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.




# అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ కృషి..





**ఉప్పల్,రామంతాపూర్ డివిజన్ లో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రూ.43.27 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం..**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,మార్చి 09 (సూర్యరేఖ)** అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతిని సాధిస్తుందన్నారు. ఉప్పల్,రామంతాపూర్ డివిజన్ లో రూ.43.27 కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనుల శంఖు స్థాపనకు రాష్ట్ర మంత్రి,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ నెల 11వ తేదీ మంగళవారం రానున్నట్టుగా చెప్పారు.ఆదివారం ఉప్పల్ లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి,ఉప్పల్ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి,లు మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.240 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లో రూ.43.27 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనుల శంఖు స్థాపన ఈనెల 11న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తౌంఫిక్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అగి రెడ్డి,కృష్ణరెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,సుర్వి మురళి గౌడ్, తవిడబోయిన గిరి బాబు,శ్రవణ్ రెడ్డి,హెచ్ ఆర్ మోహన్, గరిక సుధాకర్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ ,తెల్కల మోహన్ రెడ్డి,కొంపల్లి బాలరాజ్, అమరేశ్వరి, ఆగంరెడ్డి, ఉప్పల్, రామంతాపూర్, చిల్కానగర్, నాచారం, హబ్సిగూడ, మల్లాపూర్,కాప్రా డివిజన్ అధ్యక్షులు రఫీక్,రాజేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, నాగ శేషు,సాయి గౌడ్,విజయ్ కుమార్,గడ్డం యాదగిరి, దేవిరెడ్డి,ఆగం రెడ్డి, ఉపేందర్ రెడ్డి,సల్ల ప్రభాకర్ గౌడ్, భాస్కర్ రెడ్డి,పీరంభి, నాగూర్ పాష ,ధర్మ నాయక్, కిషోర్, మల్లికార్జున్ అమర్,మహేష్ ముదిరాజ్,వర్కాల మదన్ గౌడ్,రాజేష్ ఖాజా, సత్యం, శ్రీరాములు, జంగయ్య, కిరణ్, రాధా కృష్ణ, అన్వర్,మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**నిజాంపేట,మార్చి09(సూర్యరేఖ)**మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ జెల్ల రజిత లక్ష్మణ్ గౌడ్,అన్న కీ,శే, జెల్లా రామాగౌడ్,బాల్ లక్ష్మి,ల కుమార్తె కార్తీక వివాహానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,మండల అధ్యక్షుడు మారుతి, నసీరుద్దీన్,అమర సేనా రెడ్డి,ముత్యంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,కొమ్మట సత్యనారాయణ,కొమ్మట బాబు,లింగం గౌడ్,మసూద్ అలీ,మోహన్ రెడ్డి,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,లక్ష్మా గౌడ్,నాగరాజు,బాజా రమేష్,దేవేందర్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మడేలేశ్వర శీతల దేవి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు





**నిజాంపేట,మార్చి09(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రజక కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మడేలేశ్వర శీతలా దేవి ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఆలయంలో గణపతి హోమం,పుణ్యా వచనం,కార్యక్రమాలు చేపట్టారు. సాయంకాలం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తామన్నారు. సోమవారం మడేలేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపడతామని.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ,గ్రామ రజక సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన..



**కామారెడ్డి,మార్చి 09 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కొల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గౌలిగూడలో నూతనంగా నిర్మించిన ఆలయంలో హనుమత్ శివ రుక్మిణి విఠలేశ్వర నంది నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన ధ్వజ స్తంభాస్థాపన మహోత్సవంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కాసుల బాలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**నిజాంపేట,మార్చి09(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఆదివారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,ముదిరాజ్ కులస్తులకు సీసీ రోడ్డు వేయిస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకుని పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.సీసీ రోడ్డు పనులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,లకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరాజ్ సంఘం కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుతి,పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్,మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్,సామల మహేష్,రాజు నాయక్,రాజేందర్ గౌడ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజా బాబు,ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం 10 డివిజన్లకు నూతన కమిటీల నియామకం..




**ఉప్పల్,మార్చి 09 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కొక్కొండ బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఉప్పల్ లోని 10 డివిజన్ల అధ్యక్ష కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. రామంతపూర్ లక్ష్మీనారాయణ కాలనీలో జరిగిన సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గ 10 డివిజన్ల కమిటీలను ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేములవాడ మదన్మోహన్ చారి,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు రాళ్ల బండి విష్ణుచారి,గ్రేటర్ ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీనివాస్ చారి,కోశాధికారి శ్రీనివాస్ చారి,ప్రచార కార్యదర్శి కొప్పోజు రాములు చారి,ఉప్పల్ కోశాధికారి కొడపర్తి గోపి చారి,గ్రేటర్ హైదరాబాద్ మహిళా ప్రధాన కార్యదర్శి కవితాచారి తదితరులు పాల్గొని 10 డివిజన్ అధ్యక్ష కమిటీలు పాల్గొన్నారు. గ్రేటర్ లో ఉన్న అన్ని నియోజకవర్గాలకు కమిటీలు వేసి రాష్ట్ర విశ్వబ్రాహ్మణులను ఐక్యమత్యం చేయాలని తీర్మానించారు.

## గుండంలో మునిగి బాలుడు మృతి..



**శివంపేట,మార్చి09 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని సికింద్లపూర్ గ్రామ శివారులో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రతి ఆదివారం హైదరాబాద్ నుండి అనేక మంది భక్తులు ఆలయం విచ్చేసి ప్రశాంతంగా అడవి వాతావరణంలో స్వామివారిని దర్శించుకొని వెళ్తారు.ఈ క్రమంలో భాగంగా గుండంలో పడి బాలుడు మృతి చెందాడు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద వారం వారం జరిగే ఉత్సవాలకు హైదరాబాద్ బాలాజీ నగర్ కు చెందిన కరుణాకర్(14) కుటుంబం విచ్చేసింది.ఈ క్రమంలో ఆలయం వద్ద స్నానం చేసేందుకు దిగిన కరుణాకర్ మృతి చెందాడు.

# వధువు వివాహానికి పుస్తె మట్టెల వితరణ







**నిజాంపేట,మార్చి09(సూర్యరేఖ)** మండల పరిధిలోని శౌకత్ పల్లి గ్రామానికి చెందిన రమావత్ రాజు,బుజ్జి,ల కుమార్తె సంధ్య వివాహానికి ఆదివారం ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్, హాజరై వధువివాహానికి పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ...గిరిజన బిడ్డ అయిన డాక్టర్ మోహన్ నాయక్, నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయాలు అందజేస్తున్న ఆయనకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. అనంతరం తండావాసులు ఆయనను శాలువాతో సన్మానించారు. అలాగే వధువివాహానికి మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు,రాజునాయక్,మడావత్ నరేష్ నాయక్, మడావత్ పత్తి నాయక్,జైపాల్ నాయక్, లాల్య నాయక్, బాబునాయక్,తదితరులు పాల్గొన్నారు.

# నాచారం విఎస్ టి కాలనీ పార్కులో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు






**ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**

**నాచారం,మార్చి 09 (సూర్యరేఖ)** ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం విఎస్ టి కాలనీలోని పార్కులో మహిళలు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పాల్గొని మహిళలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శేఖర్ మాట్లాడుతూ. కలలను సాకారం చేసుకున్నప్పుడే మహిళలకు నిజమైన సాధికారత లభించినట్లు అవుతుందన్నారు. స్త్రీలు సంకల్పబలముతో ఏమైనసాధించగలరని అన్నారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, స్త్రీలు స్వయం కృషితో ఏ రంగంలోనైనా రాణించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఎస్ టి.కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యని సన్మానించిన సదత్ పటేల్





**అందోల్,మార్చి 09 (సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, న్యాయవాది అంజయ్య పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సదత్ పటేల్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం సీట్లు పంచి పెట్టారు. అంజయ్య ను ఆ దేవుడు ఆయురారోగ్యాలతో వారి కుటుంబాన్ని నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా చూడాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అవిరోధించాలని అక్షాంక్షించారు. జిల్లా చైర్మన్ ఉండడం మా అదృష్టమని గ్రామ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యేసయ్య,ఇటికేపల్లి మాజీ ఎంపీటీసీ పండరి,నాగ్వర్ మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,తాజా మాజీ సర్పంచ్ కళావతి పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ ముదిరాజ్,నాగ్వర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు సంగన్న, మైభత్పూర్ నాగన్న,రాయిపల్లి విట్టల్,గాలప్ప,వివిధ గ్రామాల పెద్దలు అభిమానులు భారీ సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా బిల్లు వద్దు.. బీసీ బిల్లు ముద్దు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారం



**రామాయంపేట,మార్చి 09(సూర్యరేఖ)** పార్లమెంటులో జరగబోయే మహిళా బిల్లు వద్దే వద్దు.. బీసీ బిల్లు ముద్దు అని మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారం అన్నారు. గత 75 సంవత్సరాల నుండి పార్లమెంటు, అసెంబ్లీలో బీసీలకు స్థానం లేకుండా చేస్తున్నారని, అసలైన ప్రజాస్వామ్యం రావాలంటే ప్రజలకు న్యాయం జరగాలంటే బీసీలకు వాటా మేం ఎంతో మాకు అంత వాటా దక్కినప్పుడే నిజమైన స్వతంత్రం,న్యాయమైన స్వతంత్రం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత 75 సంవత్సరాల నుండి బీసీ మహిళలు కేవలం ఎనిమిది మందికి మాత్రమే అసెంబ్లీలో స్థానం దక్కింది. మరి ఈ 75 సంవత్సరాలలో బీసీ మహిళలకు 8 మందికి మాత్రమే అవకాశం వచ్చినప్పుడు. మరి ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అందుకే మహిళా బిల్లు వద్దు..బీసీ బిల్లు పెట్టి పార్లమెంటులో ఆమోదించి బీసీ మహిళలకు బీసీ సమాజానికి సముచిత స్థానం దక్కేలా చూడాలని ఆయన కోరారు.

# పుస్తె మెట్టెలు బహూకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్



**శివంపేట,మార్చి 09 (సూర్యరేఖ)** హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్లమొల స్వప్న,ప్రభాకర్ దంపతుల కూతురు దేవిశ్రీ,సుదర్శన్ దంపతుల వివాహానికి పుస్తె మెట్టలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ బహూకరించారు. అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు,సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,బండారి సాయి కిరణ్,కుమ్మరి ప్రసాద్,బోను విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణనగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్..






**ఉప్పల్,మార్చి 09(సూర్యరేఖ)** మీరు పెట్ హెచ్ బికాలనీ డివిజన్ కృష్ణనగర్ కాలనీలో స్థానికంగా నెలకొన్న పలు సమస్యలపై కాలనీలో స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ ఆదివారం పర్యటించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై కాలనీలో పర్యటించి వివిధ సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి,సెక్రటరీ దేవిరాజ్,ప్రభాకర్ రెడ్డి,కిష్టారెడ్డి, బాలరాజు, బ్రహ్మచారి, అనంతచారి, ఎంఎస్ఎన్ మూర్తి, శ్రీనివాస్, అంజయ్యగౌడ్, జయమ్మ, సుజాత, దండెం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.


## నేడు మున్సిపల్ కార్యాలయానికి ఎమ్మెల్యే కె.వి.ఆర్.



**కామారెడ్డి,మార్చి 09(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ కార్యాలయానికి కామారెడ్డి శాసనసభ్యులు కటిపల్లి వెంకటరమణారెడ్డి సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు రానున్నారు. కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ లోని కౌన్సిల్ అధికారులు,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్,సిబ్బంది ఇంజనీరింగ్,సిబ్బంది,పారిశుద్ధ్యం,జవాన్లు ప్రతి పారిశుద్ధ్య కార్మికులు, యూనియన్ నాయకులు, వాటర్ వర్క్స్,వాటర్ మ్యాన్స్,వాటర్ వర్కర్స్, రెవెన్యూ ఇన్స్పెక్టర్,సిబ్బంది బిల్ కలెక్టర్లు,ఎలక్ట్రిక్ సివిల్ మెకానికల్,అన్ని రిజిస్టర్ మున్సిపల్ కాంట్రాక్టర్లు,లైసెన్స్ పొందిన ఇంజనీర్,టై బజార్ కాంట్రాక్టర్లు,హోల్డింగ్ ఏజెన్సీ,లతో మధ్యాహ్నం రెండు గంటలకు మున్సిపల్ కార్యాలయంలో వారి విభాగాల వివరానాత్మక సమాచారంతో సమన్వయ సమావేశానికి హాజరు కావాలని శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ కార్యాలయానికి ఎమ్మెల్యే వస్తుండడంతో అధికారుల్లో టెన్షన్ మొదలైంది.

## దొంతి యూనియన్ బ్యాంకులో చోరీకి ప్రయత్నించిన దుండగులు..





**శివంపేట,మార్చి 09 (సూర్యరేఖ)** శివంపేట మండలం దొంతి గ్రామంలో రహదారికి అనుకోని ఉన్న యూనియన్ బ్యాంక్ లో చోరీకి ప్రయత్నించారు. కిటికీని ధ్వంసం చేస్తుండగా పై అంతస్తులు ఉంటున్న యజమాని శబ్దాలకు నిద్రలేచారు. బయటికి వచ్చి చూడగా పారిపోయారు. రోడ్డు పైన ఉన్న బ్యాంకుపై దొంగలు విధ్వంసం చేయడం వల్ల గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పక్కన ఉన్న బ్యాంకులో ద్వంసానికి పాల్పడితే ఇంట్లో చోరీ జరగడానికి చాలా సులువుగా ఉంటుందని, పోలీసులు బాధితులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ప్రజలు వాపోతున్నారు. ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు. పూర్తి విచారణ చేసిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని శివంపేట్ పోలీసులు తెలిపారు.

# మానవ సేవే మాధవ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**రాజేంద్రనగర్,మార్చి 09** మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని మానవ సేవే మాధవ సేవ సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మానవ సేవే మాధవ సేవా సంస్థ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ సహకారంతో భావన ఋషినగర్ ట్రస్ట్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత మాతకు చేసి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా విశేష సేవలు అందించిన మహిళలను ఘనంగా సత్కరించారు.ఈ వేడుకలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలకు శాలువాలతో సత్కరించారు.సేవాభారతి మహిళలు,అంగన్వాడీ టీచర్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య మహిళా సిబ్బంది,ఆశా వర్కర్లు ఉన్నారు.అంగన్వాడీ టీచర్లు చిన్నారుల పోషణ,విద్యా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు గాను గౌరవం,ఆరోగ్య సిబ్బంది,ఆశా వర్కర్లు గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ,వైద్య సహాయం చేస్తున్నందుకు సత్కారం, సేవాభారతి మహిళలు నిరుపేద మహిళలకు, పిల్లలకు సహాయంగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా సత్కరించబడిన మహిళలు,సమాజ సేవలో భాగం కావడాన్ని గర్వంగా భావిస్తున్నామని,మన కృషిని గుర్తించినందుకు చాలా సంతోషమని ఆనందం వ్యక్తం చేశారు.మహిళా శక్తిని ప్రోత్సహించేలా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని మానవ సేవే మాధవ సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు.నవ యువ యూత్ క్లబ్,మానవ సేవే మాధవ సేవా సంస్థ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి నందుకు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాశిగారి యాదగిరి,రాపోలు సత్యయ్య,సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి కొంపల్లి జగదీష్,రమేష్ రెడ్డి దొంత రాజు, గోంత్యాల శ్రీనివాస్,సామల యాదయ్య,సిద్ధిరాల రాజ్ కుమార్, హేమలత,మీనాక్షి,ఐ.లక్ష్మి,చంద్రకళ,స్వప్న తదితరులు పాల్గొని మహిళా శక్తికి మద్దతు తెలిపారు.నవ యువ యూత్ క్లబ్,మానవ సేవే మాధవ సేవా సంస్థ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# విజయవాడలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఆంధ్రప్రదేశ్/విజయవాడ,మార్చి09(సూర్యరేఖ)** పోరాటాలు సాగించారు..హక్కులు సాధించుకున్నారు..మహిళలు సాగించిన అనేక పోరాటాల అనుభవాల స్ఫూర్తితో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాటదినంగా పాటించాలని జన సాహితి పత్రిక సంపాదకులు దివికుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో విజయవాడలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ..పేద,దిగువ మధ్యతరగతి కుటుంబాలలో ప్రతి వ్యక్తీ ఏదోఒక పని చేస్తే తప్ప కుటుంబం గడవని అనివార్య పరిస్థితుల్లో మహిళలందరూ మనుగడ కోసం వివిధ రకాల శ్రమలు,ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగంలో,వివిధ పరిశ్రమల్లో,షాపింగ్ మాల్స్ లో,ప్రభుత్వ రంగంలోని వివిధ విభాగాల్లో,విద్య,వైద్యం వంటి సేవా రంగాల్లో,ఐటీ రంగంలో వివిధ స్థాయిల్లో వారు పనిచేస్తున్నారన్నారు.ఆధిపత్య దోపిడీ శక్తుల ప్రయోజనాల కోసం పాలకులు అమలు చేస్తున్న ఆర్థిక,రాజకీయ, సాంస్కృతిక విధానాలు మహిళల జీవితాలను రోజురోజుకీ మరింత సంక్లిష్టం చేస్తూ,దుర్భర స్థితిలోకి నెడుతున్నాయన్నారు.స్వేచ్ఛగా,ఆత్మగౌరవంతో జీవించాలన్న ఆకాంక్షల్ని కాలరాస్తున్నాయన్నారు.తమ హక్కుల సాధన కోసం మహిళలు సంఘటిత పోరాటాలకు సిద్ధంకావలసిన





అవసరాన్ని నేడున్న పరిస్థితులు ఎలుగెత్తి చాటుతున్నాయన్నారు.అందుకే ఈ సంక్షోభపు భారాల్ని మోస్తున్న మహిళలు సరైన చైతన్యంతో మౌలిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించటం తప్ప మరో మార్గం లేదన్నారు.మార్చి 8 పోరాట స్ఫూర్తితో పాలకులు పెంచి పోషిస్తున్న మతతత్వానికి, సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని స్త్రీ విముక్తి సంఘటన పిలుపునిస్తుందన్నారు.ఈ సందర్భంగా స్త్రీ విముక్తి సంఘటన,జనసాహితి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సభకు అందరినీ ఆహ్వానిస్తున్నామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం.లక్ష్మి,కె.రామ్మోహన్, వేదికమీద లక్ష్మి,ప్రొఫెసర్ తోట జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా వడ్డెర సంఘం అభివృద్ధి చేస్తా..!



**రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం నూతన అధ్యక్షులు వేముల శ్రీనివాస వడ్డెర**



**రాజేంద్రనగర్,మార్చి 09** ప్రణాళికాబద్ధంగా వడ్డెర సంఘం అభివృద్ధి చేస్తానని శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వేముల శ్రీనివాస తెలిపారు. రాజేంద్రనగర వడ్డెర సంఘం సభ్యులు వేముల శ్రీనివాసని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగ అధ్యక్షులు వేముల శ్రీనివాస మాట్లాడుతూ...వడ్డెర సోదరులందరినీ కలుపుకొని పని చేస్తానన్నారు.వడ్డెరులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తేవాలని,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు.ఎంతో నమ్మకంతో వడ్డెర సంఘం బాధ్యతలు అప్పజెప్పిన వడ్డెర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.తనకు ఇచ్చిన అధ్యక్ష పదవిని పూర్తి బాధ్యతతో,రాగద్వేషాలకు అతీతంగా న్యాయం చేస్తానని,నా పరిశీలనకు వచ్చిన ప్రతి అంశాన్ని పరిష్కరిస్తానని వివరించారు.సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడు సంఘ సహకారానికి తోడ్పడాలని సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దండుగుల శ్రీనివాస, వినోద్, జనరల్ సెక్రటరీ గుంజ రాజు,కోశాధికారి రవి,ఆర్గనైజర్ శ్రీను,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురికి సన్మానాలు

డిఆర్డిఏ- సెర్ప్ శాఖ ద్వారా ఉత్తమ లక్ పతి దీదీ లకు, ప్రకృతి వ్యవసాయం లో ఉత్తమ మహిళా రైతులకు, చేనేత మరియు జౌళి శాఖ ద్వారా మహిళా చేనేత కార్మికులకు, డిఆర్ డి ఏ శాఖ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి, స్త్రీశిశు సంక్షేమ శాఖ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి, ప్రశంశ పత్రాలు అందజేసి సన్మానం చేశారు.. మెప్మా శాఖ ద్వారా ప్రేరణ సఖీలకు రూ 50,000 చొప్పున బహుమతి ఇస్తూ సన్మానం, బాగా పనిచేసిన ఆర్పీ లలో ముగ్గురిని ఎంపిక చేసి, మొదటి బహుమతిగా కర్నూలుకు చెందిన ఆర్పి ఎన్. పద్మకు రూ.2500/-రెండవ బహుమతిగా ఎమ్మిగనూరు ఆర్పి ఎం బషీర్బాను కు రూ 1500/-,మూడో బహుమతిగా కర్నూల్ ఆర్పి జి.శోభారాణికి రూ1000/- లను అందజేశారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన మహిళా విజేతలకు బహు మతులు ప్రదానం చేశారు.

## మహిళలు సర్వశక్తిమంతులు

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 07:-** జన్మతః స్త్రీలు శక్తివంతులు, సమర్థవంతులని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవా సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకర్లతో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు ఆత్మాభిమానం కలిగి ఉంటారన్నారు. మహిళలు సర్వశక్తివంతులని కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగంలో వున్నా, వ్యాపార, రాజకీయ ఇతర రంగాలలో స్థిరపడాలన్నా... ఆయా రంగాలలో ఉత్తమ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. నిర్దేశించిన ఏ చిన్న పనైనా ప్రణాళిక బద్ధంగా నిర్వహించి 100 శాతం విజయం సాధించగలిగే సత్తా వారిలో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్త్రీ ఏదైనా రంగంలో పట్టు సాధించాలంటే సంబంధిత అంశంపై లోతైన విశ్లేషణ ఉండడంతో పాటు పదిమందికి స్ఫూర్తినిచ్చే విధంగా ప్రశ్నించే తత్వం కలిగి ఉండాలన్నారు. సమాజంలో స్థిరపడిన మహిళ పారిశ్రామికవేతలు వారు ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిలో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.
నేటి తరం పిల్లలకు కూడా మంచి భవిష్యత్తు ఇవ్వాల్సిన బాధ్యత కూడా స్త్రీలపైనే ఉందని కలెక్టర్ అన్నారు. పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడంతోపాటు ఉన్నత శిఖరాలను అధిరోహించి పదిమందికి స్ఫూర్తిదాయకంగా ఉండేలా విద్యార్థులను ఆడపిల్లలను పెంచగలిగే స్థితికి మహిళలు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మగ పిల్లవాడు, ఆడపిల్ల అనే తారతమ్యం లేకుండా సమాన స్థాయిలో పెంచి ఉత్తమ పౌరులుగా దేశ, రాష్ట్ర భవిష్యత్తులో చక్కటి భాగస్వామ్యం పంచేలా పెంచాలని కలెక్టర్ సూచించారు. కొన్ని సందర్భాలలో మహిళలు అణగద్రొక్కబడి సమస్యలను చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి వారికి కూడా సమాజం సహాయం అందించే స్థితిలో ఉండాలన్నారు. లింగ వ్యవస్థతపై చట్టాలు ఉన్నప్పటికీ నిరాశ్రయులైన అనాధ పిల్లలకి సమగ్ర శిశు సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ప్రతి విద్యార్థి పాస్ కావాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**
**నగరంలోని ఎస్‌పి క్యాంప్**
**నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**
**విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యే విధంగా టిప్స్ నేర్పించిన కలెక్టర్**





**కర్నూలు, మార్చి 07 :-** ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ప్రతి విద్యార్థి పాస్ కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులను ప్రోత్సహించారు..శుక్రవారం స్థానిక ఎస్‌పి క్యాంప్ లోని నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం తో పాటు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడి గా మారి విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యే విధంగా టిప్స్ నేర్పించారు..తొలుత కలెక్టర్ పదవ తరగతి గదిలో గణితం బోధిస్తున్న సబ్జెక్ట్ టీచర్ తో మాట్లాడారు..పదవ తరగతి విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, ఎంతమంది హాజరయ్యారు, ఎంతమంది ఆ అయ్యారు అని కలెక్టర్ గణిత సబ్జెక్ట్ టీచర్ ని అడిగి తెలుసుకున్నారు... పబ్లిక్ పరీక్షల్లో మ్యాథ్స్ సబ్జెక్టు లో ఏ విధంగా గుర్తు పెట్టుకోవాలి? మ్యాథ్స్ లో సమస్యలను ఏ విధంగా సులభంగా పరిష్కరించాలో చిట్కాలు నేర్పిస్తున్నారా అని కలెక్టర్ గణిత సబ్జెక్ట్ టీచర్ ని ఆరా తీశారు.... విద్యార్థుల్లో కొంతమంది స్లో లెర్నర్స్ ఉంటారని, అలాంటి విద్యార్థులకు మ్యాథ్స్ సులువుగా అర్థం అయ్యేలా బోధించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు..గణితంలో ఒక సమస్యను తీసుకొని, ఏ విధంగా పరిష్కరించాలని కలెక్టర్ ఒక విద్యార్థితో పానెల్ బోర్డ్ మీద చేయించారు.... అనంతరం కలెక్టర్ స్వయంగా పదవ తరగతి విద్యార్థులకు ఏ విధంగా గుర్తుపెట్టుకోవాలో స్వయంగా విద్యార్థులకు బోధించారు.. గణిత సమస్యలను పార్ట్ లుగా విభజించుకుని, పరిష్కరించినట్లయితే సమాధానం చాలా బాగా గుర్తుంటుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు.. విద్యార్థి దశలో పదవ తరగతి చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని, అందరూ బాగా చదువుకుని 10వ తరగతిలో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.. అదే విధంగా ఇంటర్, బి.టెక్ లేదా డిగ్రీ లను కష్టపడి బాగా చదివి, మంచి ఉద్యోగం సాధించాలని కలెక్టర్ సూచించారు.. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు..ఎంతమంది టీచర్లు ఉన్నారు ?? ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? ఎంతమంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు?? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆరా తీశారు.. వర్చువల్ విధానం ద్వారా పాఠాల బోధనను బాగా వినియోగించుకోవాలని కలెక్టర్ హెడ్మాస్టర్ కి సూచించారు.. పాఠశాల ఆవరణంలో శుభ్రత మెయింటెయిన్ చేయాలని, ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛతా దివస్ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల ఆవరణం మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ హెడ్మాస్టర్ ను ఆదేశించారు.. పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా త్వరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. అనంతరం మధ్యాహ్న భోజనంను కలెక్టర్ తనిఖీ చేశారు.... అన్నం వండడానికి ఫిల్టర్ వాటర్ ను వినియోగించాలని, అందువల్ల అన్నం నాణ్యతగా ఉంటుందని కలెక్టర్ హెడ్మాస్టర్ ను ఆదేశించారు.. గుడ్లను పరిశీలించి, గుడ్ల సైజు చిన్నగా ఉండట్టి గుడ్లను సప్లై చేస్తున్న సంబంధిత ఏజెన్సీ కి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ ఫోన్ చేసి డీఈఓ ను ఆదేశించారు.. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకటరెడ్డి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు..